ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 19.11.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. బ్రెజిల్ లో జరుగుతున్న G 20 సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు సుస్థిరాభివృద్ధి, ఇంధన పరివర్తనం అనే అంశం పై మాట్లాడతారు.
2. మహారాష్ట్ర శాసన సభకీ, ఝార్ఖండ్ శాసన సభ ఎన్నికల్లో రెండో విడతకి పోలింగ్ రేపు జరుగుతుంది.
3. దేశంలో 30 శాతం వరకు మట్టి సారం కోల్పోయి, నిర్వీర్యం కావడంతో భూసారం పెద్ద సవాల్ గా పరిణమించిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివ రాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు.
4. ఢిల్లీ లో వాయు కాలుష్యం అతి తీవ్ర స్థాయికి చేరడంతో వాయు నాణ్యత మెరుగు పరచేందుకు కృత్రిమ వర్షం కురిపించేందుకు అనుమతించాలని ఢిల్లీ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

-------------------

**REV EVE SECOND DAY G20 EVENTS**: బ్రెజిల్ లోని రియోడి జనరో నగరంలో జి 20 శిఖరాగ్ర సదస్సు రెండో రోజు కార్యక్రమాలు ఇంకొద్ది సేపట్లో ప్రారంభమవుతాయి. సుస్థిర అభివృద్ధి ఇంధన పరివర్తన అనే ఇతివృత్తం పై మొదటి సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగిస్తారు. డిజిటల్ మౌలిక సదుపాయాలపై రెండవ

సెషన్ జరుగుతుంది. ఈ సమావేశాలతో పాటు ప్రధానమంత్రి బ్రెజిల్, అర్జెంటీనా, చిలీ, ఆస్ట్రేలియా దేశాల అధిపతులతో చర్చలు కూడా జరుపుతారని భావిస్తున్నారు. జి 20 సమావేశానికి హాజరైన అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మూడు దేశాల పర్యటనలో చివరి దశలో గయానా బయలుదేరి వెళతారు.

**NSD**

-----------------------------

**EVE-JHARKHAND-POLL ARRANGEMENT**: జార్ఖండ్ శాసనసభ ఎన్నికల్లో రెండో విడత పోలింగ్ కు రేపు విస్తృతమైన భద్రత ఏర్పాట్లు చేశారు. రెండో విడతలో 38 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతుంది. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని నక్సలైట్ ప్రాబల్యం ఉన్న 31 కేంద్రాల్లో సాయంత్రం నాలుగు గంటలకే పోలింగ్ ముగిస్తారని ఎన్నికల అధికారులు తెలియజేశారు. 55 మంది మహిళలతో సహా 528 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కోటి 23 లక్షల మందికి పైగా ఓటర్లు ఈ అభ్యర్థుల రాజకీయ భవితవ్యాన్ని తెలుస్తారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్నికల ప్రధాన అధికారి కె రవికుమార్ పిలుపునిచ్చారు. ఎన్నికలు స్వేచ్ఛగా సజావుగా జరిపేందుకు గట్టి భద్రత ఏర్పాట్లు చేశారు. కేంద్ర అనుబంధ సైనిక దళాలకు చెందిన జవాన్లను ప్రతి కేంద్రం వద్ద మొహరించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతా దళాలు ఫ్లాగ్ మార్చి నిర్వహించాయి. అంతర్ జిల్లా సరిహద్దులను మూసివేసి బీహార్ పశ్చిమ బెంగాల్ సరిహద్దు ప్రాంతాల్లో చొరబాటు దారులను సంఘ వ్యతిరేక శక్తులను నిరోధించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఎటువంటి పరిస్థితిసైనా ఎదుర్కొనేందుకు హెలికాప్టర్లను వినియోగిస్తున్నారు. ఈ దశలో ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ స్పీకర్ రబీంద్రనాథ్

మహతో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బాబూలాల్ మారండి ప్రతిపక్ష నాయకుడు అమర్నాథ్ కుమార్ అఖిల ఝార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షులు సుదేశ్ కుమార్ మహతో మొదలైన ప్రముఖులు పోటీలో ఉన్నారు. మహారాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో కూడా రేపు పోలింగ్ జరుగుతుంది. 288 నియోజకవర్గాల్లో పోటీ జరుగుతుంది.

NSD

---------------------------

**AGRI MIN-GLOBAL SOIL CONFERENCE** సుస్థిరమైన లాభవంతమైన వ్యవసాయానికి అందరికీ ఆహార భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. ఈరోజు భౌగోళిక భూ సదస్సును ఉద్దేశించి వర్చువల్ గా ప్రసంగిస్తూ జోహార్ భూసారం అనేది ఇప్పుడు అంతర్జాతీయ సమస్యగా పరిణమించింది అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా 30% మేరకు భూమి సారం కోల్పోయి నిర్వీర్యం కావడంతో దేశంలో భూసారం అనేది పెద్ద సవాలుగా పరిణమించింది అని, అత్యధికంగా రసాయనిక ఎరువులు వాడడంతో ఈ నష్టం జరిగిందని ఆయన చెప్పారు. దేశంలో సేంద్రియ వ్యవసాయాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కూడా ఆయన తెలియజేశారు. విద్యార్థులు పరిశోధకులు స్థానిక భౌగోళిక భూసమంతీత సమస్యల పరిష్కారానికి సృజనాత్మకమైన ఆవిష్కారాలు జరపాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులకు విద్య ప్రోత్సాహం అత్యధిక శాస్త్రీయ సమాచారం అందించడం ద్వారా వారిని సాధికారులను చేయాలని కూడా ఆయన చెప్పారు.

NSD

----------------------

**JAL SHAKTI:** ఈ రోజు ప్రపంచ మరుగు దొడ్ల దినోత్సవం సందర్భంగా కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ "హమార శౌచాలయ్ - హమార సమ్మాన్" పేరుతో మూడు వారాల పాటు ప్రచారాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా పారిశుద్ధ్య మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ప్రవర్తనా మార్పులను పెంపొందించడం, దేశవ్యాప్తంగా మరుగుదొడ్ల పనితీరు, నిర్వహణను మెరుగుపరచడం వంటివి ఈ ప్రచార ప్రధాన లక్ష్యం. ఈ ప్రచారంలో భాగంగా పలు పోటీలను నిర్వహించనున్నారు. కాగా వచ్చే నెల 10వ తేదీ జాతీయ మానవ హక్కుల దినోత్సవం రోజున ఈ ప్రచారం ముగుస్తుంది.

**NSD**

----------------------------

**ISRO:** అత్యాధునిక కమ్యూనికేషన్ ఉపగ్రహం జి సాట్ 20ని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ విజయవంతంగా ప్రయోగించింది అమెరికాలోని కేప్ కనవరల్ లో స్పేస్ ఎక్స్ సంస్థకు చెందిన ఫాల్కన్ నైన్ రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని నిన్న రాత్రి విజయవంతంగా ప్రయోగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇస్రో చైర్మన్ డాక్టర్ ఎస్ సోమనాథ్ ఈ ఉపగ్రహం సవ్యంగా పనిచేస్తోందని సోలార్ ప్యానల్ లను ఉపయోగంలోకి తెచ్చామని చెప్పారు ఈ ఉపగ్రహం ద్వారా సుదూర ప్రాంతాల్లో బ్రాడ్బ్యాండ్ సేవలు అందించడంతోపాటు విమానం ఎగురుతుండగా ప్రయాణికులకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే అవకాశం కలుగుతుంది. స్పేస్ ఎక్స్ రాకెట్ ద్వారా ఇస్రో ఉపగ్రహం ఉపయోగించడం ఇదే మొదటిసారి. న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ అనే తన వాణిజ్య విభాగం ద్వారా ఇస్రో ఈ ఉపగ్రహ ప్రయోగం చేపట్టింది.

**NSD**

-----------------------------

**REV:DAY DELHI AIR POLLUTION**: దేశ రాజధాని ఢిల్లీలో ఏర్పడ్డ తీవ్రమైన వాయు కాలుష్యం సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు కృత్రిమ వర్షం కోసం క్లౌడ్ సీడింగ్ జరిపేందుకు అనుమతించాలని ఢిల్లీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ కేంద్ర పర్యావరణ మంత్రి ఉపేందర్ యాదవ్ కి ఒక లేఖ రాస్తూ వాయు కాలుష్యం పై అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. న్యూ ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ ఢిల్లీ మంత్రి ఈ విషయంలో నిపుణులను సంప్రదించామని ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతంలో కాలుష్య మేఘాలను చెదరగొట్టి వాయు నాణ్యత పెంచేందుకు కృత్రిమ వర్షం కురిపించవలసిన సమయం వచ్చిందని చెప్పారు .ఇది ఇలా ఉండగా ఢిల్లీలో వాయు నాణ్యత మరింతగా క్షీణిస్తుండడంతో అనేక ప్రాంతాల్లో వాయు నాణ్యత సూచి సివియర్ ప్లస్ స్థాయికి చేరుకునీ 476 గా నమోదయింది. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో 480 కి పైగా సూచి నమోదు అవుతుందని తెలియజేస్తుంది. వాయు కాలుష్యం కారణంగా ఢిల్లీ ఘజియాబాద్ ప్రాంతాల్లో అనేక పాఠశాలలో ఈపెంట్ నుంచి తరగతులను ఆన్లైన్ నిర్వహిస్తున్నారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం, జాంబియా మిలియా ఇస్లామియా వంటి విశ్వవిద్యాలయాలు కూడా శనివారం వరకు ఆన్లైన్ క్లాసులో నిర్వహిస్తుండగా జేఎన్యు శుక్రవారం వరకు ఆన్లైన్ తరగతులు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. తక్షణం చర్య తీసుకోకపోతే నగరంలో వాయు నాణ్యత పెంచడం అసంభవమని ఢిల్లీ పర్యావరణ మంత్రి చెప్పారు.

**NSD**

-------------------------

**REV. VINOD TAWDE**: భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి వినోద్ తావడే ఓటుకి నగదు కుంభకోణం పాల్పడ్డారన్న ఆరోపణలను పార్టీ ఈరోజు ఖండించింది. మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో పరాజయం పాలు అవుతామని తెలిసిన ప్రతిపక్షం నిరాధారమైన ఆరోపణలు చేస్తోందని పార్టీ ప్రతినిధి సుతాన్షు త్రివేది న్యూఢిల్లీలో ఆరోపించారు. వినోద్ తావడే పార్టీ నాయకుల సమావేశానికి హాజరవుతున్నారని పార్టీ కార్యకర్తలకు పోలింగ్ ప్రక్రియ గురించి అవగాహన కలిగించేందుకు ఈ సమావేశాలు నిర్వహిస్తారని ఆయన చెప్పారు. ఇటువంటి నిరాధారమైన ఆరోపణలు చేస్తే ముందు ఆ ప్రాంతంలో ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించాలని ఆయన సూచించారు. ఐదు కోట్ల రూపాయలను జేబులో పెట్టుకుని తేవడం సాధ్యం కాదు కనుక కెమెరాలు చూడడం ద్వారా ఈ విషయం రుజువు అవుతుందని త్రివేది అన్నారు. మహా వికాస్ అగాడి కి చెందిన నాయకులు ఈ ఆరోపణలు చేస్తున్న వారు సమావేశం జరుగుతున్న నియోజకవర్గంలో అసలు పోటీలోనే లేరని ఆయన చెప్పారు. ప్రజలకు అయోమయం సృష్టించింది కాంగ్రెస్ పార్టీ ఇటువంటి ఆరోపణలు చేస్తుందని కూడా త్రివేది చెప్పారు.

**NSD**

------------------------------

**ECUADOR-EMERGENCY**: దక్షిణ అమెరికా దేశమైన ఈక్వడార్ లో 60 రోజులపాటు అత్యవసర పరిస్థితి విధించారు కార్చిచ్చులు వ్యాపించడం నీటి కొరత కరువు నేపథ్యంలో ఈ ఎమర్జెన్సీ విధించారు. దేశంలో వివిధ ప్రాంతాల్లో 17 చోట్ల కార్చిచ్చులు తీవ్రంగా వ్యాపించాయని ఐదు చోట్ల మంటలను అదుపు చేయగలిగామని ఇంధన శాఖ మంత్రి తెలియచేశారు. దక్షిణాది రాష్ట్రాల్లో ముఖ్యంగా ఎక్కువ మంటలు

చెలరేగుతున్నట్లు తెలుస్తోంది కరువు నెలకొనడంతో ఇంధన సంక్షోభం ఏర్పడి ప్రభుత్వం సెప్టెంబర్ నుంచి భారీగా విద్యుత్ కోతలు విధిస్తోంది.

**NSD**

-------------------------

**BIHAR HOCKEY**: బీహార్ లోని రాజగిర్ స్టేడియంలో జరుగుతున్న మహిళల ఏషియన్ హాకీ ఛాంపియన్స్ ట్రోఫీ పోటీల్లో భారత జట్టు ఫైనల్ కీ చేరుకుంది. ఈ సాయంత్రం జరిగిన సెమీఫైనల్ లో భారత్, జపాన్ ను 2-0 గోల్స్ తేడాతో ఓడించింది. గ్రూప్ దశలో అన్ని మ్యాచ్లోనూ గెలుపొందిన భారతదేశం ఫేవరెట్ గా సెమీఫైనల్ లో ప్రవేశించింది. అంతకుముందు చైనా మలేషియాను మూడు ఒకటి గోల్స్ తేడాతో ఓడించి ఫైనల్ కీ చేరుకుంది. రేపు మలేషియా, జపాన్తో కాంస్య పతకం కోసం మధ్యాహ్నం రెండు గంటల 15 నిమిషాలకు తలపడుతుంది. భారత్, చైనా దేశాల మధ్య ఫైనల్ మ్యాచ్ సాయంత్రం నాలుగు గంటల 45 నిమిషాలకు జరుగుతుంది.

**NSD**

-------------------------------

**REV EVE SECOND DAY G20 EVENTS**: The second day of the **G-20 summit** is

commence at **Brazilian city of Rio De Janeiro in a while from now**. The 1st session 'Sustainable Development and Energy Transition' will be addressed by **Prime Minister Narendra Modi**. The 2nd session of the day will be **held** on digital infrastructure. Beside the sessions, the **Prime Minister** is expected to hold bilateral talks with the state heads of Brazil, Argentina, Chile and Australia. After the Summit, **on the third and final leg, Prime Minister Modi will leave for a state visit to Guyana.**

**REV:DAY DELHI AIR POLLUTION**: Delhi government has urged the Centre to

grant permission for cloud seeding to induce artificial rain in the national capital to combat the severe air pollution crisis. Delhi Environment Minister Gopal Rai has written to Union Environment Minister Bhupender Yadav, requesting an